## ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండవ వర్ధంతి సభ విజయవంతం చేయండి



పొడుస్తున్న పొద్దు గద్దర్ అన్న యాదిలో...
శ్రీ2.వ వర్ధంతి సభ తేదీ 21-08-2025 గురువారం
సమయం ఉదయం 11:00 గంటల నుండి
వేదిక గద్దర్ ప్రాంగంగం చిన్నంబావి చౌరస్తా




జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
ఆదివారం 17 ఆగస్టు 2025 పేజీలు : 5




# అద్దె భవనాల్లో అవస్థలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 20 మైనార్టీ సాంఘిక సంక్షేమ గురుకులాలు ఉన్నాయి. దాదాపు 15 వేల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటికి సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మొత్తం 30 అద్దె భవనాలను వినియోగిస్తున్నారు. ఇందులో వనపర్తి జిల్లాలోని మైనార్టీ బాలికల పాఠశాలకు మాత్రం ప్రభుత్వ భవనం ఉంది. మిగతా అన్నింటికీ నెలకు దాదాపు రూ.55 లక్షలు అద్దె చెల్లిస్తున్నారు. జిల్లాల్లోని గురుకులాల్లో కొన్ని 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు, మరికొన్ని 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని భగీరథకాలనీ సమీపంలోని జేపీఎన్‌సీ కళాశాల భవనంలో మైనార్టీ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాలలు 1, 2, 3 ఉన్నాయి. వీటికి దాదాపు నెలకు రూ.3.50 లక్షల అద్దె చెల్లిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి భారీ మొత్తంలో గండి పడుతోంది. 5 నెలలు గడుస్తున్నా అద్దె అందకపోవడంతో భవనాల యజమానులతో ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు.

**మహబూబ్‌నగర్**

2016లో ఉమ్మడి జిల్లాలో ఒక్కో భవన నిర్మాణానికి రూ.20 కోట్ల చొప్పున రూ.120 కోట్ల నిధులు కేటాయించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లా కేంద్రంలోని బోయపల్లి గేటు సమీపంలోని కల్వరికొండపై 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. 2019లో నాటి ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించగా 80 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులు బిల్లులు రాక నిలిచిపోయాయని గుత్తేదారుడు తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో రూ.10 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని చెప్పారు. వీరన్నపేటకాలనీలో రెండు బాలికల, మూడు బాలుర గురుకుల భవనాలకు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. 2022లో బిల్లులు రాక గుత్తేదారులు పునాది వేసి పిల్లర్లను నిర్మించి వదిలేసినట్లు సమాచారం. జడ్చర్లలో 1, దేవరకద్రలో 2 భవనాలకు స్థలాలు కేటాయించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 2, వనపర్తిలో 2, నారాయణపేట 1, జోగులాంబ గద్వాల జిల్లాల్లో 1 చొప్పున స్థలాలను గుర్తించారు. కొన్ని జిల్లాల్లో దాదాపు పూర్తవుతుండగా మహబూబ్‌నగర్‌లో మాత్రం పనులు నత్తనడకన సాగుతున్నాయి. - మిగతా2లో

# బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యం



అభివృద్ధి యే బిజెపి అజెండా
నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి
నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు
బిజెపి జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి



బిజెపి నేత ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప

# బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యం

-అభివృద్ధి యే బిజెపి అజెండా
-నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి
-నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు
-బిజెపి జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు



**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 16 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు బిజెపి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పూర్తిస్థాయి కమిటీని నియమించడం జరిగిందని ఆయన వివరించారు. సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకొని అన్ని వర్గాల వారిని జిల్లా కమిటీలో భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. 21 మందితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్టీ కార్యకలాపాలకు అనుగుణంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని చిన్నంబావి, పాన్ గల్, కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని ఆమనగల్ కడ్తాల్ మాడుగుల మండలాలను సైతం నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోకే పార్టీ కార్యకలాపాలకు అనువుగా ఉండడానికి జిల్లా పరిధిలోకి తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్న సంకల్పంతో ఆరుగురు ఉపాధ్యక్షులు ఆరుగురు కార్యదర్శులు ముగ్గురు జనరల్ సెక్రటరీలు ఇతర కార్యవర్గ సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. 11 మంది బీసీలకు కమిటీలకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని ఆరుగురు ఓసీలు ఇద్దరు ఎస్సీ ఎస్టీలను మరో ముగ్గురు మహిళలను కమిటీలో నియమించడం జరిగిందని వేముల నరేందర్ రావు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తాం ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో అభివృద్ధి లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందులో భాగంగా తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లాకు మంజూరైన కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని ఇచ్చే విధంగా పోరాటాలు సాగిస్తామన్నారు. కేంద్రం మంజూరు చేసిన అనేక పథకాలను విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే చర్యలను ప్రజలకు వివరిస్తూ బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అందుతున్న విషయాన్ని సవివరంగా ప్రజల ముందు ఉంచుతామన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి దీనికి తోడు రూర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద పెద్ద కొత్తపల్లి మండలాన్ని ఎంపిక చేసిన పాలకులు ఈ పథకాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్లకపోవడం వల్ల అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. 99కోట్లు టూరిజం అభివృద్ధి కోసం కేంద్రం నాగర్ కర్నూల్ జిల్లాకు మంజూరు చేసిందని నరేందర్రావు వివరించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు నాగర్ కర్నూల్ జిల్లాలో లేకపోయినా కేంద్రం నుంచి నిధులు తెప్పించి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడతామని నరేందర్ రావు వివరించారు. భవిష్యత్తులో నాగర్ కర్నూల్ జిల్లాలో పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. డోర్నకల్ నుంచి నాగర్ కర్నూల్ మీదుగా రైల్వే మార్గం కోసం డి పి ఆర్ రూపొందించే ప్రక్రియ పూర్తయిందని సానుకూల ప్రకటన వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి తోడు నల్లమల లో దేవాలయాల వద్ద అభివృద్ధి, టూరిజం అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. దీంతోపాటు భూత్పూర్ నుంచి మన్ననూరు వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం కేంద్ర మంత్రులను పార్టీ ఆదేశానుసారం కలిసి మంజూరు చేయించడానికి కృషి చేస్తామన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి బిజెపి ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలు కూడా బిజెపికి అండగా ఉండాలని అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న తమకు ప్రజల అండదండలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి జిల్లా కార్యదర్శి పంజుగుల నాగేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గం ..బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా దండు శ్రీనివాస్, గంగిశెట్టి నాగరాజు, నర్సింహ నేత,రాగి రామకృష్ణారెడ్డి, తమటం శేఖర్ గౌడ్, ఏ, తిరుపతయ్య లను ఎంపిక చేశారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా గోరంటి నరసింహ పంజుగుల నాగేందర్ గౌడ్, జే ,శ్రీధర్ రెడ్డి లను నియమించారు. అదేవిధంగా కార్యదర్శులుగా చంద్రకళ,వరికుప్పల ఆంజనేయులు, రాంభూపాల్ రెడ్డి, లలితా బాయి, పి,శ్రీలక్ష్మి, బేతి తిరుమల్ యాదవ్, ట్రెజరర్గా రాజా రామేశ్వరరావు, ఆఫీస్ సెక్రటరీగా చందు యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జిగా అఖిల్ రెడ్డి, మీడియా కన్వీనర్ గా భీమేష్ రెడ్డి, ఐటీ ఇన్చార్జిగా మహేశ్వరం లను రాష్ట్ర కమిటీ ద్వారా నియమించడం జరిగిందని జిల్లా పార్టీ అధ్యక్షుడు వేముల నరేందర్ రావు వివరించారు.

# భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అన్ని విధాల అండగా ఉంటుంది

రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ చంద్రశేఖర్ రెడ్డి



**దామరగిద్ద ఆగస్టు 16(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం కింద కానుకుర్తి రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులతో కలిసి శనివారం రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ చంద్రశేఖర్ రెడ్డి భూములను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ భారతీయ జనత పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేశారు. భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరాకు 45 లక్షల రూపాయలను ఇచ్చి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షాన కేంద్ర మంత్రితో కలిసి భూ నిర్వాసితులకు మద్దతు తెలిపి భారీ ఎత్తున ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో భూ నిర్వాసితులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరుపక కురుస్తున్న వర్షాల కారణంగా

ఎర్రబారు తున్న తెల్ల బంగారం పంట పొలాలు
దిక్కు తోచని పరిస్థితిలో అన్న దాతలు



**నర్వ ఆగస్టు 16( ప్రజాజ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండలం లోని. ఆయా గ్రామాలలో వారం. రోజుల పాటు ఎడతెరపక్క కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాలలో నీటి శాతం అధికమై పెరుగుతున్న పంట చెండ్లు పత్తి, కంది తది తద పంట చెన్లు ఎర్రబారు తు కుళ్ళిపోతున్నాయి గత ఏడాది కంటే ప్రస్తుతం వర్షాధార పంటలను అధికంగా సాగు చేశారు, ముందస్తుగా వర్షాలు కురవడం వలన ఎంతో ఆశతో రైతులు పత్తి, కంది పంటలపై ఆశ పెట్టుకొని అప్పులు చేసి పెట్టుబడును పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం కాపు దిశలో వచ్చేసరికి. ఎడతెరపక వారం రోజులపాటు ముసురు వర్షాలు కురవడంతో ప్రస్తుతం పత్తి కంది మొలకలు ఎర్రబారి మునిగిపోతున్నాయని ఆ గ్రామాల రైతు ఆవేదన పనిచేస్తున్నారు, అని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు, ప్రభుత్వం, అధికారులు పంటలను పరిశీలించి పంట నష్ట అరిహారం చెల్లించాలని మండల రైతులు డిమాండు చేస్తున్నారు, తక్షణమే స్థానిక మంత్రిగారు స్పందించి వంట నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు


## ఎడతెరుపక కురుస్తున్న వర్షాల కారణంగా

ఎర్రబారు తున్న తెల్ల బంగారం పంట పొలాలు
దిక్కు తోచని పరిస్థితిలో అన్న దాతలు




**నర్వ ఆగస్టు 16( ప్రజాజ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండలం లోని. ఆయా గ్రామాలలో వారం. రోజుల పాటు ఎడతెరపక్క కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాలలో నీటి శాతం అధికమై పెరుగుతున్న పంట చెండ్లు పత్తి, కంది తది తద పంట చెన్లు ఎర్రబారు తు కుళ్ళిపోతున్నాయి గత ఏడాది కంటే ప్రస్తుతం వర్షాధార పంటలను అధికంగా సాగు చేశారు, ముందస్తుగా వర్షాలు కురవడం వలన ఎంతో ఆశతో రైతులు పత్తి, కంది పంటలపై ఆశ పెట్టుకొని అప్పులు చేసి పెట్టుబడును పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం కాపు దిశలో వచ్చేసరికి. ఎడతెరపక వారం రోజులపాటు ముసురు వర్షాలు కురవడంతో ప్రస్తుతం పత్తి కంది మొలకలు ఎర్రబారి మునిగిపోతున్నాయని ఆ గ్రామాల రైతు ఆవేదన పనిచేస్తున్నారు,అని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు, ప్రభుత్వం, అధికారులు పంటలను పరిశీలించి పంట నష్ట అరిహారం చెల్లించాలని మండల రైతులు డిమాండు చేస్తున్నారు, తక్షణమే స్థానిక మంత్రిగారు స్పందించి వంట నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని రైతులకు పిలుపు

**అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు**

**దామరగిద్ద ఆగస్టు 16(ప్రజాజ్యోతి):** ఈ నెల 25 26 తేదీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని శనివారం దామరగిద్ద మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం మెయిన్ రోడ్ పై వాల్ పోస్టర్ ను (ఏఐయుకేఎస్) డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు విడుదల చేశారు. ఈ సందర్భంగా (ఏఐయుకేఎస్ ) డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు మాట్లాడుతూ దేశంలో రైతు వ్యతిరేక నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదంతో ఒప్పందాలు చేసుకొని రైతులకు తీవ్ర నష్టం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని రైతులకు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనదని అన్నారు. ముఖ్యంగా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అరకొర రుణమాఫీ చేసి చేయి దులుపుకున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతు భరోసా రెండు దఫాలుగా ఎగ్గొట్టారని అన్నారు.




నేడు దేశంలో పెట్టుబడులు తెగిపోతుంటే గిట్టుబాటు ధర కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. అనంతరం రైతాంగం ఐక్యంగా పోరాడి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఈ నెల 25 26 తేదీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలకు రైతంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో (ఏఐయుకేఎస్ ) జిల్లా కోశాధికారి టీ తాయప్ప (పిడిఎస్ యు)జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ (పివైఎల్) జిల్లా కోశాధికారి పి మధు జిల్లా నాయకులు టి మహేష్ నాయకులు రాజు నరసింహ బాలప్ప చంద్రప్ప హుస్సేన్ అప్ప హనుమంతు తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండవ వర్ధంతి సభ విజయవంతం చేయండి

**పొడుస్తున్న పొద్దు గద్దర్ అన్న యాదిలో...**
**శ్రీ2.వ వర్ధంతి సభ తేదీ 21-08-2025 గురువారం**
**సమయం ఉదయం 11:00 గంటల నుండి**
**వేదిక గద్దర్ ప్రాంగంగం చిన్నంబావి చౌరస్తా**

**చిన్నంబావి, ఆగస్టు 16 : (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా యుద్ధ నౌక, విప్లవ గాయకుడు గద్దర్ గారి రెండవ వర్ధంతి సభను విజయవంతం చేయాలని దళిత బహుజన రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు. పిలుపునిచ్చారు. చిన్నంబావి మండల పరిధిలోని ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సభ వాల్ పోస్టర్‌ను శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో కరపత్ర విడదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిత ప్రజల విముక్తి కోసం గద్దరన్న జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. ప్రజల కోసం కాళ్లకు గజ్జగట్టి పోరాటం చేసిన గద్దర్ గారి పాత్ర మలిదశ తెలంగాణ ఉద్యమంలో అపూర్వమని తెలిపారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, ముఖ్యంగా పీడిత వర్గాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 21న సభ పేద ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన గద్దర్ అన్నకు ఘన నివాళులు



అర్పించాలనే ఉద్దేశంతో ఆగస్టు 21న చిన్నంబావి మండల కేంద్రంలో రెండవ వర్ధంతి సభను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిస్వామి, వడ్డేమాన్ నరసింహ (కళాకారుడు), పెద్ద మల్లయ్య, మాదాసు కురువ, చిన్న మల్లయ్య (బీజేపీ రాష్ట్ర నాయకుడు), ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవుని రమేష్, డి.ఎన్. కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు కృష్ణ అలియాస్ మాజీ సర్పంచ్ చిన్నమారు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండండి..

**దేవరకద్ర ఆగస్టు 16 ప్రజా జ్యోతి** వర్షాల పట్ల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని స్థానిక తహసీల్దార్ కృష్ణయ్య కోరారు. శనివారము మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ నగర్ హరిజనవాడలో గత వారం నుంచి కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురి అవుతున్నారని అందుకు ఆయన కాలిని మొత్తం పరిశీలించారు. ఇంటి వద్ద ఉన్న నీటి సంపు లో నీరు నిల్వ ఉండడం వల్ల దానిద్వారా అనేక వ్యాధులు వస్తున్నాయని



అందుకు ప్రజలు జాగ్రత్తగా ఉండి నీటి నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు నీటిని వాడుకోవాలని జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి ముందల ఉన్న సంపులో ఉన్న నీటిని తొలగించారు. ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రత పాటించాలని దాని వలన ఎటువంటి వ్యాధులు రావని ఆయన తెలిపారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు మద్యపానం పదార్థాల నిర్మూలనకై పోరాడుదాం

దామరగిద్ద ఎస్ఐ రాజు




**దామరగిద్ద ఆగస్టు 16(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలో డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) ఆధ్వర్యంలో శనివారం దామరగిద్ద ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బందితో ప్లే కార్డ్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ యువత చిన్న వయసులో మత్తు పదార్థాల వినియోగానికి అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు సూచించారు. గంజాయి మత్తు పదార్థాల వినియోగం పై పిల్లల తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రశ్నిస్తూ మంచి మార్గం వైపు నడుచుకునేలా ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం గంజాయి నిర్మూలనకు నిరంతర పర్యవేక్షించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో (పిడిఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్ సాయికుమార్ (పివైఎల్) జిల్లా కోశాధికారి పి మధు జిల్లా నాయకులు టి మహేష్ బి కృష్ణ రైతు సంఘం జిల్లా నాయకులు తయప్ప పివైఎల్ నాయకులు రాజునరసింహతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజమూరు అంజన్న సన్నిధిలో భక్తులకు అన్న ప్రసాద వితరణ..



**దేవరకద్ర ఆగస్టు 16 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని చిన్న రాజమూరు గ్రామంలో శ్రావణమాసంలో నాలుగవ శనివారం రోజు ఇంటెలిజెన్సీ కానిస్టేబుల్ తిరుపతయ్య నిర్మల దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

? వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి




**? అడ్డాకుల. ఆగస్టు 15 (ప్రజా జ్యోతి )** శ్రీకృష్ణ **జన్మాష్టమి** వేడుకలను శనివారం అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు గ్రామంలోని పురవీధులలో శ్రీకృష్ణుని శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో భాగంగా పిల్లలు, నృత్యాలతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. శోభాయాత్ర, ఉట్టి కొట్టె కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిఉత్సవాలను విజయవంతం చేయండి

**పెబ్బేరు ఆగస్టు 16( ప్రజా జ్యోతి )**బీతెలంగాణ బహుజన మొదటి మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఆగస్టు 18 వ తేదీ సోమవారం రోజు ఉదయం 8 గంటలకు సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కార్యక్రమనీ నిర్వహించడం జరుగుతున్నది. ఇట్టి కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక గౌడ పంక్షన్ హాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు పున్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణంచడం హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నర్సయి పల్లి గ్రామానికి చెందిన శ్రీమతి రేవతి గౌడ్ ను సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవాలు కమిటీ రాష్ట్ర కన్వినర్ గా ప్రభుత్వం నియమిచడం హర్షించదగిన విషయము. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాచర్ల శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు ఎస్ రామన్ గౌడ్, తర్వాత మాజీ ఎంపిటిసి శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు ఉమేష్ గౌడ్, రమేష్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, సలహాదార్, రాజా గౌడ్ జి భాస్కర్ గౌడ్, ఎన్ వెంకటేష్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సిపిఐ మహాసభలు విజయవంతం చేయండి

**పెబ్బేరు ఆగస్టు 16(బీ ప్రజా జ్యోతి )**సిపిఐ 4వరాష్ట్ర మహాసభలు ప్రజా సమస్యలపై పోరాటాల రూపకల్పనకు వేదిక ఉందని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం పెబ్బేర్ మహాజన హమాలీ సంఘం భవన్ లో సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడారు. మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో మహాసభలు ఆగస్ట్ 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభ చర్చిస్తుందని పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మతం పేరుతో దేవుళ్ళ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి బండారాన్ని మహాసభల్లో ఎండగట్టటం జరుగుతుందన్నారు. బిజెపి వ్యతిరేక శక్తులను బలోపేతం చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తారు అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు గడిచిన సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సంపన్నులు ఆదాయం మాత్రం



పెరిగిందన్నారు. ప్రధాని మోదీ మాటలు గారడిని తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు నలుమూలల నుంచి ప్రతినిధులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్ పెబ్బేరు మండల సహాయ కార్యదర్శులు పెద్ద మొగులయ్య, గాంధీ, నాయకులు శాంతమూర్తి, పెద్ద మన్యం, గంధం శివ, ఎస్.చంద్రయ్య, జి.లక్ష్మన్న,గౌర్ల వెంకటన్న, గంధం కృష్ణయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.రి

# పెద్ద మారూర్ గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

కురువడోలతో ఊరేగింపు

న్నంబావి మండలంలోని వివిధ

గ్రామాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**చిన్నంబాయి మండలం. ఆగస్టు16 (ప్రజా జ్యోతి )** చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్, కొప్పునూరు వివిధ గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు గ్రామ వీధులలో శ్రీకృష్ణుని శోభాయాత్రలు వైభవంగా సాగాయి.భక్తులు కీర్తనలు చేస్తూ, కురువడోలతో ఊరేగింపులో పాల్గొనగా, గ్రామమంతా భక్తిరసమయ వాతావరణం నెలకొంది. ట్రాక్టర్‌పై అందంగా అలంకరించిన శ్రీకృష్ణ పరమాత్మ పటాన్ని









ఊరేగింపుగా తీసుకెళ్లడం విశేషంగా నిలిచింది. చిన్నారులు కృష్ణ వేషధారణలతో అందరినీ ఆకట్టుకోగా, యువకులు ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్రకు మరింత శోభ చేకూర్చారు. పిల్లల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తరువాత సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించగా, గ్రామమంతా ఉత్సాహభరితంగా మారింది. వేడుకల్లో పెద్ద ఎత్తున గ్రామస్తులు, మహిళలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, సంఘ నాయకులు, యువకులు వేడుకలను విజయవంతం చేయడానికి ప్రత్యేక కృషి చేశారు. ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి పండుగ వేడుకలు



ుఆకట్టుకున్న..గోపిక, శ్రీకృష్ణులుగా వేషధారణ

**అచ్చంపేట ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వైభవంగా సంస్కృతిక కార్యక్రమాలతో పాటు కోలాటాలు ఉట్లు కట్టే కార్యక్రమాలు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా చిన్నారులు వేసిన గోపిక కృష్ణులుగా వేషాధారణాలు సంస్కృతికి చిహ్నంగా మారాయి. అదేవిధంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని గోకుల్ నగర్ శ్రీ కృష్ణ ఆలయంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం కౌన్సిలర్ బాలరాజు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు గావించారు. యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**పెబ్బేరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**బీమున్సిపాలిటీ కేంద్రంలో గల లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్లో "కృష్ణాష్టమి" వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలలో భాగంగా పాఠశాలకు చెందినటువంటి చిన్నారులు వివిధ గోపికలు మరియు కృష్ణుడి యొక్క వేషాలను ధరించి చూపరులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రభావతి మేడం గారు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం...



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 16:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి, వీరాంజనేయ స్వామివార్లకు అభిషేకం, పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వీధుల గుండా గ్రామ భక్తులు భజన చేయగా, శ్రీకృష్ణ యాదవ్ సంఘం సభ్యుల చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలతో దేవాలయం ప్రాంగణంకు చేరుకొని, ఉట్ల కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. రామన్ కాన్వెంట్ స్కూలు ఆధ్వర్యంలో చిన్నారులతో కోలాటం మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శ్రీకృష్ణ యాదవ్ సంఘం సభ్యులు, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి





బిజెపి నేత ఓబీసీ మోర్చా
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
వెన్న ఈశ్వరప్ప

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 16** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలో గోవిందపల్లి సమీపంలో వెలసిన వరాహగిరి శ్రీ శ్రీశ్రీ గట్టుచెన్నకేశవ స్వామి వారిని శ్రావణమాసం నాల్గవ శనివారం అయినందువల్ల స్వామి వారిని బిజెపి నేత ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయనకు దేవస్థాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తితో మెలగాలని.దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని అన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి. ఆశన్న. విజయ్ కుమార్. భద్రేశ్వర్. బిజెపి ఉపాధ్యక్షులు మల్కయ్య. కిషన్ సెల్ అధ్యక్షులు సంటెం వెంకటయ్య. కురుమయ్య. శ్రీనివాస్ గౌడ్. నరేందర్ కృష్ణయ్య. రఘు తదితరులు పాల్గొన్నారు.

## అద్దె భవనాల్లో అవస్థలు

-మొదటిపేజీ తరువాయి

జిల్లా కేంద్రంలోని బోయపల్లి గేటు సమీపంలోని భవనం మరో 5 నెలల్లో అందుబాటులోకి వస్తుందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి తెలిపారు. ఇక్కడికి ప్రస్తుతానికి రెండు పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలో తరగతులు ప్రారంభించాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. అందుబాటులోకి వస్తే అద్దె భారం కొంతమేర తగ్గుతుందని పేర్కొన్నారు.

## కూకట్ పల్లి నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు ఐడిఎల్ లేక్ వే వద్ద ఉన్న నాలాను పరిశీలించారు. గత ప్రభుత్వ హాయంలో కేటీఆర్ ఔఊఆః కింద 100 కోట్ల నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు, కామునీ చెరువు నుండి ముళ్లకత్వ చెరువు వరకు, రంగదాముని చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించకుండా

## ఆర్టీసీ బస్సు ఢీకొని గేదె మృతి



**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 16 ప్రజా జ్యోతి** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ క్రాస్రోడ్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ గేదె మృతి చెందింది. అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో రూ. 80 వేలు విలువైన పాడి గేదె అక్కడికక్కడే చనిపోయిందని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసీ యాజమాన్యం తమను ఆదుకోవాలని డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 16 ప్రజా జ్యోతి** విద్యుత్ మారమ్మత్తుల కారణంగా నేడు (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి 6గంటల వరకు 33/11 సబ్స్టేషన్ నాగర్ కర్నూల్ ఐపిడిఎస్ టౌన్ 3 ఫీడర్ మరియు నాగనూల్ ఫెడర్ కు సంబంధించిన బస్ డిపో నుంచి శ్రీపురం చౌరస్తా ఇరువైపుల మరియు శ్రీపురం చౌరస్తా నుంచి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ట్రాన్స్ఫార్మర్ దగ్గరఉన్న ఎబి స్విచ్ ల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సప్లై లో అంతరాయం జరుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని ఏ ఈ మాన్య నాయక్ తెలిపారు.

# డోస్ పెంచిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం హాట్ టాపిక్గా మారింది. మంత్రివర్గ విస్తరణలో ఆయనకు నిరాశ ఎదురవడంతో అప్పటి నుంచి సీఎం రేవంత్పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. నిత్యం విమర్శలు చేస్తూ పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. అటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం అధిష్ఠానం కోమటిరెడ్డికి మంత్రి పదవి ఇస్తామన్నది నిజమేనని చెప్పడం గమనార్హం. అయితే అధిష్ఠానం ఇచ్చిన హామీతో పాటు తన పనితనాన్ని చూసి మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి చెబుతున్నారు. అన్నదమ్ముళ్లకు ఇద్దరికీ మంత్రి పదవి ఇస్తే ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి కోమటిరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. పైసలు, నిధులు అన్నీ మీకేనా అంటూ రేవంత్ రెడ్డిని నిలదీశారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో జరిగిన సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ విగ్రహావిష్కరణ సభలో కోమటిరెడ్డి పాల్గొన్నారు. గత 20 నెలలుగా మునుగోడు నియోజకవర్గంలో రోడ్లు, భవనాల నిర్మాణాల కోసం ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. మంత్రిని వందసార్లు కలిసినా ఫలితం లేకపోయిందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించక తప్పదన్నారు. “పదవులు మీరే తీసుకుంటున్నారు.. నిధులు కూడా మీరే తీసుకుంటున్నారని అడగాలా వద్దా?” అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిని కానీ, పార్టీని కానీ విమర్శించడం లేదని, మునుగోడు నియోజకవర్గానికి నిధులు రావడం లేదనే ఆవేదనతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోనే ఆయన పై వ్యాఖ్యలు చేశారు. “వలిగొండ–చౌటుప్పల్ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపో యాయి. ఎందుకంటే కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదు. ఆ బిల్లులు ముఖ్యమంత్రి ఆదేశిస్తేనే వస్తాయి. అందుకే నేను ముఖ్యమంత్రిని ఉద్దేశించి పదవులు మీకే.. పైసలూ మీకేనా? అని అడిగాను” అని రాజగోపాల్ రెడ్డి వివరించారు మంత్రి పదవి ఇవ్వడమనేది అధిష్ఠానం నిర్ణయమని రాజగోపాల్ రెడ్డి అన్నారు. పదవి రావలసి ఉంటే ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. ఒకవేళ తనకు మంత్రి పదవి వస్తే




మునుగోడు ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవాలని, ఎందుకంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసం వారితో కలిసి తాను పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### రేవంత్ ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు

గత కొన్ని నెలలుగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను ఎందుకు అలాంటి కామెంట్స్ చేస్తున్నారో చెప్పుకొచ్చారు. తన నియోజకవర్గానికి కావాల్సిన నిధులు విడుదలలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. నిధులు లేక, పదవులు లేక ఏ చేయడానికి ఎమ్మెల్యేగా ఉన్నామంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్లగిరిలో వల్లభ్భాయి పటేల్ విగ్రహావిష్కరణ సలో పాల్గొని రేవంత్ రెడ్డి డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. వలిగొండ– చౌటుప్పల్ రోడ్డు నిర్మాణ బిల్లు రావడం లేదని అందుకే కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని ఆరోపించారు. దీనిపై మంత్రిని అడిగితే తన చేతుల్లో ఏమీ లేదని అంతా ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నట్టు చెబుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని కానీ ప్రభుత్వాన్ని కానీ విమర్శించం లేదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోడ్లకు, బిల్డింగ్లకు నిధులు రావడం లేదని చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు మంత్రులను కలిసినా ప్రయోజనం లేదని వాపోయారు. ముఖ్యమంత్రి వద్ద మొరెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. నిధులు ఇవ్వడం లేదని పదవులూ ఇవ్వడం లేదని అన్నారు. అందుకే ప్రజల తరఫున ప్రశ్నించాల్సి వస్తోందని వాపోయారు. అలాంటి టైంలో పదవులు, పైసల గురించి అడగాలా వద్దా అని నిలదీశారు. పదవులు గురించి అధినాయకత్వం చూసుకుంటుందని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వచ్చినప్పుడు అది కచ్చితంగా వస్తుందని ఎవరు ఆపినా ఆగదని అన్నారు. చేసిన పనులకు మాత్రం కచ్చితంగా డబ్బులు రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. అందుకే అడుగుతున్నానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం మంచి నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే నిధుల కోసం కొట్లాడేందుకు వీలు కలుగుతుందని అన్నారు.తనకు మంత్రి పదవి రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డుపడుతున్నారనే కోపంతో ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఈ మధ్య కాలంలో వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రిని టార్గెట్ చేస్తున్నారు. పది పదిహేనేళ్లు తానే ముఖ్యమంత్రిని అని చెప్పుకున్న రేవంత్రెడ్డిని తప్పుపట్టారు. అక్కడి నుంచి మొదలైన ఈయన విమర్శలు ఇంకా కొనసాగుతున్నాయి. దీనిపై క్రమశిక్షణ సంఘానికి పలువురు ఫిర్యాదు చేశారు. ఆయనతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కూడా ప్రయత్నిస్తున్నట్టు మల్లు రవి ఈ మధ్య కాలంలో ప్రకటించారు. ఇంత జరుగుతున్నా తగ్గేదేలే అన్నట్టు రాజగోపాల్ రెడ్డి విమర్శలు కంటిన్యూ చేస్తున్నారు. ఇప్పుడు నేరుగా సీఎంను టార్గెట్ చేస్తున్న రాజగోపాల్ రెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే చర్చ కాంగ్రెస్లో నడుస్తోంది.